## న్యూస్‌రీల్

# సాహిత్యానికి ఆవంత్స కృషి ఎనలేనిది : మృణాళిని




**వేడుకల్లో మాట్లాడుతున్న కవి నందిని సిధారెడ్డి. చిత్రంలో మృణాళిని తదితరులు**

**బోట్‌క్లబ్ (కాకినాడసిటీ):** సాహిత్యం కోసం ఆవంత్స సోమసుందర్ ఎంతో కృషి చేశారని సాహిత్య అకాడమీ తెలుగు విభాగం కన్వీనర్ సి.మృణాళిని అన్నారు. సాహిత్య అకాడమీ, క్రియ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో వజ్రాయుధ కవి అవంత్స జయంతిని గాంధీ భవన్‌లో శనివారం నిర్వహించారు. సాహితీ ప్రక్రియలలో ఆయన చేసిన కృషిని కొత్త తరాలకు పరిచయం చేయడానికి శత జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రముఖ కవి నందిని సిధారెడ్డి మాట్లాడుతూ పిఠాపురంలో నివసించిన సోమసుందర్ నిజాం పాలకులను ఎదిరిస్తూ వెలువరించిన గేయకావ్యం 'వజ్రాయుధం' నాటి తెలంగాణ పరిస్థితులను కళ్లకు కట్టిందన్నారు. క్రియ సొసైటీ కార్యదర్శి ఎస్ఎస్ఆర్ జగన్నాథ రావు మాట్లాడుతూ ఈ వేడుకలలో తాము పాలు పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. జి.సీతారామస్వామి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎస్.ఈశ్వరరెడ్డి, బొల్లోజు బాబా, వాడ్రేవు వీర లక్ష్మి దేవి, చందు సుబ్బారావు, సాహిత్యంపై జరిగిన సమావేశంలో కస్తూరి నాగ మురళీ శంకర్, నందూరి రాజగోపాల్, ఆర్.సీతారామారావు ప్రసంగించారు.